భారీ ఎత్తున వివిధరకాల వంటకాలు తయారవుతున్నాయి. కుతకుత.. చుయ్ చుయ్ శబ్దాలతోపాటు మసాలా వాసనలు, స్వీట్ తాలూకా ఏలకుల సువాసనలు ఇల్లంతా పెళ్ళివారిల్లులా కళకళలాడుతుంది. కాని జరుగుతున్నది పెళ్ళి మాత్రం కాదు. విద్యుదలంకరణంతో శోభాయమానంగా, వుంది కాని ఎక్కడా తోరణాలులేవు. ఆ ఇంట్లో ఆశ్చర్యానందాలు కలకలం విస్తరిల్లుతుంది గాని మంగళవాయిద్యాలు వినబడ్డం లేదు.

ఆశ్చర్య... అందరి మొహాల్లోనూ ఆశ్చర్యం... విందు ఎందుకో ఎవ్వరినడిగినా సమాధానం రాక ఆశ్చర్యం... అంతే అయివుంటుందనే ఆనందం.. ఏదో శుభవార్త వినబోతున్నాము కాబోలనే ఆనందం..

అందరిని విందుకాహ్వానించాడు రామారావు. అందరికి పనులప్పచెప్పాడు. ఫలానా వాళ్ళను తీసుకువచ్చే బాధ్యత నీదిసుమా అని ప్రతిఒక్కరిని కోరాడు. ఓహో నువ్వు వచ్చావా! నీకోసం ఇంకా వెతకాలనుకుంటున్నాననో, మీ ఇంటికి

# ప్యూర్ ఫెలో


ఎస్.ఎస్.ఎస్. రాజు

రావాలనుకుంటున్నాననో నిన్నుతీసుకురాకపోతే రామారావుకేమని సమాధానమివ్వాలని ఆలోచిస్తున్నాను. పోనిలే రక్షించావు అనో ప్రతి ఒక్కరూ ప్రతి వారినీ పలకరించు కుంటున్నారు.

అక్కడికి వచ్చిన వారిలో చాలామంది అతని స్నేహితులే, మిగిలినవారు బంధువులు ఇంచుమించుగా అందరూ సభ్యతా సంస్కారం ఎరిగినవారే అయినా దయచేసి ఎవ్వరూ ఏ మాత్రపు అసభ్యంగా కూడా ప్రవర్తించవద్దు. [illegible] చేస్తే ఈ వి[illegible]ముకు అర్థంలేదు అని అందర్నీ హెచ్చరించాడు. అందరు అతనికి కావలసినవారే. అందరికీ అతను ఆత్మీయుడే అందుకే అతని హెచ్చరిక నందరూ కిమ్మనకుండా పాటిస్తున్నారు. అప్పటికందరూ అతన్ని ఎన్నో సార్లు అడిగారు.. ఈ విందు ఎందుకు చేస్తున్నావని రకరకాలుగా అడిగారు. అసలు



విశేషమేమిటనీ, ఇంచుమించుగా వత్తిడి చేసారు విషయం చెప్పమని. అందరికీ చిరునవ్వే సమాధానమిచ్చాడు. చూస్తారుగా ఆఖరికి మీకే తెలుస్తుందని మొదట్నించీ అతని తత్వమే అంత. ఏ విషయాన్ని చప్పున తేల్చిచెప్పడు. ప్రతి దాన్ని నిశితంగా ఆలోచిస్తాడు. విశిష్టమైన వ్యక్తిత్వమున్న మనిషని అందరి చేతా అనిపిస్తాడు. అతను చేసిన ఏ పనికైన ఏదో ఒక విశేషముంటుంది. అతను చెప్పిన ఏ సలహాయైనా తిరుగులేనిదై వుంటుంది. దేని మీదైనా అతనివిమర్శ నిర్దుష్టంగా వుంటుంది. అందుకే అతన్నాట్టె బలవంత పెట్టలేదవ్వరూ తినబోతు రుచులెందుకు, వినబోతు అడగడ మెందుకు అని వూరుకున్నారు. వంట వండడానికింకా ఏ మాత్రం ఆలస్యముందని కనుక్కుని తిరిగొస్తున్న రామారావు నడిగారెవరో ఏమోయి! నీ పాట కచేరీ డిన్నర్‌కి ముందా, తరువాత? అని, తరువాతే, మొహానికి పట్టిన చెమట తుడుచుకున్నాడు. "సెలక్షన్స్ ఏమిటి?" వింటారుగా ఊరిస్తున్నట్టుగా అనేసి, మరో పనిమీద వెళ్ళిపోయాడు. ఏమిటి చెప్మా ఇతని వుద్దేశ్యం విందెందుకంటే చూస్తారుగా అంటాడు. ఏం పాడతావంటే వింటారుగా అంటాడు. అనుకుంటూ అయినా నువ్వేంపాడినా బావుంటుందిలే తనలో తనే గొణుకున్నాడతడు. మంచి పాటగాడని అందరిచేత అనిపించుకున్న మంచి గాయకుడు శాస్త్రీయ పరిజ్ఞానం లేదుగాని లలితసంగీతం అతనుపాడుతుంటే హాయిహాయి అనిపిస్తూంటుంది. నండూరివారి ఎంకి పాటలు ఇతని కోసమే వ్రాసారనిపిస్తుంది. విశ్వనాథులు కిన్నెరసాని ఇతని గళంలోనించే ఉద్భవించిందనిపిస్తుంది. కృష్ణశాస్త్రిగారి రాధామాధవులు ఇతనికి బాగా పరిచయస్తులు కాబోలనిపిస్తుంది. ఆఖరికి అతను పాడిన ప్రతిపాటా రసజ్ఞానాందకరము, జనమనోరంజకము అనిపిస్తుంది. అతనిపాటను ఒకసారి విన్నవాళ్ళెవరైనా మళ్ళీవింటే బాగుణ్ణుననిపిస్తుంది. ఇలా నిరీక్షణలతో, నిట్టూర్పులతో, ఆతృతతో, ఆనందంతో అందరూ అతన్ని ఎప్పుడెప్పుడా అని ప్రశ్నిస్తున్నారు. అందరికి ఒక్కటే సమాధానం. అతని చెరగని చిరునవ్వు.



స్టోర్ రూమ్‌లో అరటిపళ్ళు గెలలనుండి వేరు చేస్తున్న రామారావుకి మాత్రం ఓ

పిచ్చివాడు క్షణక్షణం గుర్తుకొస్తున్నాడు ఆ పిచ్చివాడి గురించిన ఆలోచనల్లో అతను సతమతమైపోతున్నాడు. మూడు రోజుల క్రితం చూశాడు ఊరవతల సత్రంలో అతను ఫలానా అని ఎవరో చెబితే విని విస్తుపోయాడు. ప్రతి మనిషి బ్రతుక్కి చివరికి మిగిలేది అతను సంపాదించిన కీర్తి. అది పొందగలిగి తిరిగి చూస్తుండగానే దూరమైపోతే ఆ జీవితాలు ఉన్మాదావస్థకు లోనవుతుంది కాబోలనుకున్నాడు. రామారావు ఆ ముసలాయన్ని ఈ స్థితికి తెచ్చిన పరిస్థితులెంత జటిలమైనవో ఊహించుకోలేక పోయాడు. ఎంతకాదనుకున్నా ఆ పిచ్చి ముసలాయన్ని గూర్చిన ఆలోచనల నుండి తప్పించుకోలేకపోతున్నాడు. ఆ వెకిలి చూపు, ఆ పిచ్చి ధోరణి, ఎంత ప్రయత్నించినా మరిచిపోలేకపోతున్నాడు. ఎంతటివాడు చివరికి ఎలాగైపోయాడు. పాపం అనుకున్నాడు... రామారావు తను చేస్తున్నపనేమిటో మరచిపోయి ప్రక్కనున్న కుర్చీలో కూలబడిపోయాడు. మరో మలుపు తిరిగిన ఆలోచనలతన్ని ఊపిరి తీసుకోనివ్వడంలేదు.

తనీరోజు తీసుకున్న నిర్ణయం సరైనదా కాదా అన్న మీమాంసలో కాసేపు గింజుకుపోయాడు. ఒక వేళ తన ప్రయత్నానికి విఘ్నం వాటిల్లితే తను భరించగలడా లేదా ఆఖరికి అందరికి తెలుస్తుంది. ఇంతవరకూ మభ్యపెట్టగలిగాడు గాని ఇది వికటిస్తే ఫలితమేలాగుంటుందో...అతనిలో చిన్న కంపరం బయలుదేరించి ఒళ్ళంతా చెమట పట్టింది. అలాగే నిర్జీవిలా శూన్యంలోకి చూస్తూకూర్చున్నాడు.

అయ్యా! అన్ని సిద్ధమైనాయండి, అంటూ వచ్చాడు వంటాయన తుళ్ళిపడిలేచి ఈ లోకంలోకి వచ్చి... కంగారు పడ్డాడు. ఎలాగో గొంతు పెగల్చుకొని ''అలాగా వస్తున్నాను పదండి'' అన్నాడు. అతనిమాటలతనికే వింతగా తోచాయి. ఏమిటి తనిలాగైపోయాడు ఎంతభయస్తుడాతను అనుకున్నాడు. తనకు తాను సంభాళించుకుని నౌఖర్ని పిలిచి తను వదిలేసిన పనిప్పచెప్పి స్టోర్‌రూమ్‌లోంచి బయటకు వచ్చాడు. ఎందుకో అతని గుండె ఇంకా దడదడలాడుతూనేవుంది. ఎవ్వరూ తనలో ఆలోచనల్ని పసికట్టగూడదని మొహానికి నవ్వు పులుముకున్నాడు. ఒక్కసారి హాలంతా పరికించి చూసాడు. అందరూ వచ్చారో లేదోనని అందరూ వచ్చారు. తన మీద వాళ్ళకున్న అభిమానానికతను పొంగిపోయాడు. అలాగే చిరునవ్వుతో హాల్లోంచి బయటకొస్తున్న రామారావు అదిరిపోయాడు. గుమ్మందగ్గరే ఆగిపోయాడు. అదే మనిషి.. చింపిరి జుట్టు.. చిరిగిపోయిన బట్టలు.. వెకిలి చూపులు పిచ్చిచేష్టలు.. గబగబా తన గదిలోకి పారిపోయి దాక్కోవాలని పించింది రామారావుకి. అయినా అంగుళం కూడా వెనక్కి గాని ముందుకుగాని కాలు కదల్చలేకపోయాడు. చూపు మరల్చలేకపోయాడు. వంటలైనట్టున్నాయి భోజనాలు కానిద్దామా అన్నమాటతో స్పృహలోకొచ్చి పక్కకి తిరిగి చూసాడు. 'ఏమిటిలా చూస్తున్నావు' అన్నాడాయన 'ఏమీలేదు ఏమిలేదు' సంబాళించుకున్నాడు రామారావు తిరిగి చిరునవ్వు పులుముకున్నాడు. ఒక్క నిమిషమాగండి ఇప్పుడే వస్తాను అంటూ గేటు దాటి బయటకు వెళ్తున్న రామారావుని అందరూ ఆశ్చర్యంగా చూస్తున్నారు. తిరిగి అతనితోపాటు లోపలికి వస్తున్నా అగంతకుడ్ని, అతని వికారమైన ఆకారాన్ని చూసి నోళ్ళు వెళ్ళబెట్టారు. అంతా తమ స్థితిలోంచి తేరుకోలేకున్నారు. 'ఏమిటి రామారావు అతనేం చేస్తున్నాడో అతనిక తెలుసా' అతనేం చేసిన ఓ ప్రత్యేకత వుంటుంది కాదనం కాని ఇప్పుడితన్ని లోపలికి తీసుకురావడంలో విశేషమేమిటి అందరికి ఇదే ఆలోచన.

చింపిరి జుట్టు.. చిరిగిపోయిన బట్టలు.. వెకిలి చూపులు పిచ్చిచేష్టలు.. గబగబా తన గదిలోకి పారిపోయి దాక్కోవాలని పించింది రామారావుకి. అయినా అంగుళం కూడా వెనక్కి గాని ముందుకుగాని కాలు కదల్చలేకపోయాడు. చూపు మరల్చలేకపోయాడు. వంటలైనట్టున్నాయి భోజనాలు కానిద్దామా అన్నమాటతో స్పృహలోకొచ్చి పక్కకి తిరిగి చూసాడు. 'ఏమిటిలా చూస్తున్నావు' అన్నాడాయన 'ఏమీలేదు ఏమిలేదు' సంబాళించుకున్నాడు

''ఫ్రెండ్స్'' రామారావు కంఠం హాలులో ప్రతి ధ్వనించింది. 'ఇతనెవరో మీకెవరికైనా తెలుసా?' తెలీదు, అందరి మొహాల్లోనూ ప్రశ్న స్పష్టంగా కనిపిస్తుంది. పోనీండి ఈయన్నిప్పుడు మీకందరికి పరిచయం చేస్తున్నాను. ఈ రామారావు కాని పిచ్చిపట్టలేదు గదా. ఎవడో పిచ్చివాడ్ని తెచ్చి తమకు పరిచయం చేస్తానంటాడేమిటి. జోక్ చెయ్యడంలేదు గదా అనుకున్నారు. వీరి పేరు మన కనవసరం. పేరు చెపితే మీరందరూ అతని మీద సానుభూతి కురిపిస్తారు. దాన్నిగుర్తించే స్థితిలో ఇప్పుడు లేడాయన. ఒకప్పుడు ఆంధ్రదేశాన్నంతటినీ తన ప్రతిభా ప్రాభావాలతో ఉర్రూతలూగించిన మహా విద్వాంసుడీయన. సంగీత, సాహితీయనికి ఎనలేని కీర్తిని తెచ్చి పెట్టారు. కాని వాటన్నిటినీ అనుభవించే అవకాశాన్నీయన కోల్పోయాడు. మతి చలించి ఊరూవాడా తిరుగుతున్న ఇతని ఈ స్థితికి కారనమేమిటో అనూహ్యం. హాల్లో గుసగుసలు బయలు దేరాయి. ఈ విందుకు ఈయనకు చాలా సంబంధముంది. చిన్న సైజు కలకలం. 'ప్లీజ్ హియర్ మీ' విందు ప్రారంభిద్దామా. అందరి మొహాల్లోకి చూస్తూ అన్నాడు రావమారావు. ముసలాయన గురించి చెప్పుకుంటూ ఇబ్బందిగా కదిలారందరూ ముసలామన మాత్రం రామారావు కూర్చోబెట్టిన కుర్చిలోనే వుండిపోయాడు. బఫే డిన్నర్ ఎవరిక్కావలసినవి వాళ్ళే వడ్డించుకు తింటున్నారు. తింటున్నంత సేపు కొంత మంది వంటాయన్ను మెచ్చుకుంటున్నారు. మరికొంతమంది రామారావుని మెచ్చుకుంటున్నారు. మరికొందరు ఎవరిని మెచ్చుకోవాలో తేల్చుకోలేక తర్జన భర్జన పడుతున్నారు. రకరకాల పిండి వంటలు ఆవిర్లు వెదజల్లుతు నాసా పుటాల్ని అదరగొట్టి తాళింపు గుబాళింపులు ఇదమిద్దమని తేల్చి చెప్పలేని వాసన హాలంతా వ్యాపించి అందరిని ఒక విధమైన మత్తులో ముంచింది. అందరి మెచ్చుకోలులనూ చిరునవ్వుతో స్వీకరిస్తున్నాడు రామారావు. ఇంచుమించు అందరు ఆ ముసలాయనని మరిచిపోయారు. ఒక గంటలో విందు ముగిసింది. అందరూ తాంబూలాలు వేసుకుని ఆరుబయట పచ్చగడ్డిమీద కూర్చుని భుక్తాయాసాన్ని తీర్చుకుంటున్నారు. అక్కడ కూడా విద్యుద్దీపాలు ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ''ఎక్స్‌క్యూజ్‌మీ''! ఇప్పుడే వస్తానుండండని రామారావు లోపలి తన గదిలోకెళ్ళి తలుపు గడియ వేసుకున్నాడు. ఒక క్షణం అతని గుండె దడదడలాడింది. ఇప్పుడే తను చెయ్యబోతున్నపని ఎంత వరకు సమంజసమని ఆలోచించాడు. అయినా ఎన్నో రోజులుగా నిర్ణయించబడిన ప్రణాళికానుసారం అతను తన నిశ్చయాన్ని మార్చుకోదలచుకోలేదు. మనస్సు కూడదీసుకొని తను చేయాలనుకున్నది చేసేశాడు. ఒక్క ఐదు నిమిషాలు తర్వాత చెమట పట్టిన శరీరాన్ని అయిష్టంగా బయటకు తెచ్చుకొని గట్టిగా నిట్టూర్చాడు. తన నెవరైనా గమనించారేమోనని చుట్టూ చూసి తేలికగా విశ్వసించాడు. మరొక్కమారు కాగితాన్ని చదివి జేబులో వుంచుకొని బయటకు వచ్చాడు. బయట అందరి మొహాలూ ఆలస్యానికి విసుగుదల ప్రకటిస్తున్నాయి. స్టేజి మీద మైక్ పెట్టి

రడీగా వుంది. ఎందుకో రామారావుకి కొంచెం భయం వేసింది. తన సంగతి అందరికి తెలిసిపోయిందేమోనని అందర్ని పరీక్షగా చూశాడు. అందరి మోహాల్లోనూ నిరీక్షణ మరే భావమతనికి గోచరించలేదు. 'రామారావు' ప్రక్కనే వినిపించిన పిలుపుకు ఉలిక్కిపడ్డాడు. ఇంకేమైనా ఆలస్యముందా. అబ్బె ఏం లేదు ఇదిగో మొదలు పెడదాం. మరి త్వరగారా! పాపం అమాయక ప్రజ ఓపిక పట్టలేక పోతున్నారు. చురుక్కుమని చూశాడు రామారావు. తన సంగతతనికి తెలిసిపోయిందేమోనని కాని అలాంటిదేమీ లేదని, తన భ్రమకి తనే నవ్వుకున్నాడు. నిజమే పాపం అమాయకప్రజే అనుకుంటు స్టేజి వైపుకు నడిచాడు. అతనికి తెలియకుండానే అతని కాళ్ళు తడబడ్డాయి. ముసలాయన కోసం చుట్టూ వెతికాడు. ఎప్పుడు వెళ్ళిపోయాడో పిచ్చివాడు ఎక్కడా కనిపించలేదు.

తంబురాశ్రుతిలో, తబలా మేలాయింపులో, గొంతు నిండి రాగాన్ని ఆలాపించింది. గానామృత ధారా వృష్టి వర్షంలో శ్రోతలందరూ తడిచిపోతున్నారు. రసాస్వదనలో అందరి కళ్ళు అర మొద్పులై అవ్యక్తమైన ఆనందాన్ని అనుభవిస్తున్నాయి. పల్లవి పలికింది. మోయింపకోయ్ మురళీ కృష్ణా, తీయతేనియా బరువు మోయ లేదే బ్రతుకు మోయింప కోయ్ మురళీ కృష్ణా. కృష్ణ శాస్త్రి గారి గేయం వీనులవిందుగా సాగుతుంది. క్రొత్త నీరొచ్చి పాతనీరును తీసుకుపోతుంది. అంతక్రితం జరిగిన విందులోని పదార్థాల రుచులు అందరూ మరిచిపోతున్నారు. చరణం చరణంలోనూ రాధ అనుభవించిన మధుర బాధ స్పష్టంగా మనోవీధిలో కనిపిస్తుంది. తేయతేనెయల బరువును అందరూ అనుభవిస్తున్నారు. ఆహా! రామారావు! నీజన్మ ధన్యమనుకున్నారందరూ పాట యిపోయాక. రామారావు మరి రెండు గేయాలు పాడాడు. ఆరసవాహినిలో అందరూ ఈదులాడారు. రామారావు ఎంకి పాటేదైనా పాడవోయి న్నారెవరో. కొమ్మలో కోయిలా... అంటు అందుకున్నాడు పాటై పోయేంతవరకు అందరూ ఊపిరి తియ్యడాన్నే మరిచిపోయారు. ఈసారి తమ జన్మధన్యమనుకున్నారు. మరోపాట... మరోపాట ఆ రాగాలహరి అలా అలాగాలిలో కలిసిలీనమై మాటల కందని భావవీచికలు వీచింది.

ఈసారి పంచమ స్థాయిలో రాగాన్నందుకుని మహోజ్వల హిమగిరి శిఖరాగ్రాలలో అందర్నీ తీసుకుపోతున్నాడు. తంబురా శ్రుతి మరిచిపోయింది. తబలామేళవించలేక పోయింది. అందరు నోళ్ళు వెల్ల బెట్టుకు వింటున్నారు. గొంతెత్తి అతను పాడుతుంటే అతని లోని రాగావేశాన్ని చూస్తున్నారు గాని పరిసరాల్ని పూర్తిగా మరిచిపోయారు. ఎవరికి ఏమౌతుందో పట్టించుకోవడంలేదెవ్వరూ. అంతగా అందులో లీనమై నిద్రవస్థలో పడిగింజుకు పోతున్నారు.

ఊహకందని లోకాల్లోకి అందర్ని తీసుకుపోయింది. ఈసారి స్వంత రచనలు పాడాడు. అంతా సెహభాష్ అన్నారు. పాటపాటకు మధ్య చప్పట్లు మారుమ్రోగి పోతున్నాయి. మరో విషాద గీతం... ఇంకో హృదయ విదారక రాగం రానురాను అతని గొంతులో వస్తున్నమార్పు నెవ్వరూ గమనించడంలేదు. అతని గాన మాధురి వారందర్ని లొంగదీసుకుంది. ఈసారి పంచమ స్థాయిలో రాగాన్నందుకుని మహోజ్వల హిమగిరి శిఖరాగ్రాలలో అందర్ని తీసుకుపోతున్నాడు. తంబురా శ్రుతి మరిచిపోయింది. తబలామేళవించలేక పోయింది. అందరు నోళ్ళు వెల్ల బెట్టుకు వింటున్నారు. గొంతెత్తి అతను పాడుతుంటే అతని లోని రాగావేశాన్ని చూస్తున్నారు గాని పరిసరాల్ని పూర్తిగా మరిచిపోయారు. ఎవరికి ఏమౌతుందో పట్టించుకోవడం లేదెవ్వరూ. అంతగా అందులో లీనమై నిద్రవస్థలో పడిగింజుకు పోతున్నారు.

'అమ్మో! శ్రోతలంతా హటాత్తుగా మేల్కొన్నారు. ఏం జరిగిందో తెల్సుకునే లోపల రామారావు వెనక్కి ఒరిగిపోయాడు అతని కాలు తగిలి మైక్ పడిపోయింది.

"ఏమైందేమైంది" అందరూగుమిగూడారు. ఏదో భయం.. ఆ త్రుత అందర్ని కదిపేస్తోంది. 'దయచేసి అందరూ తప్పుకోండి. అతనికి కొంచెము గాలి తగలనీయండి' ఓ డాక్టర్‌గారు ముందుకొచ్చి అందర్ని దూరం చేసారు. అంతా నిర్విణ్ణులై ఏమీ పాలుపోక ఆశ్చర్యంలో మునిగిపోయారు. డాక్టర్ నాడి చూసారు. చాలచాల బలహీనంగా కొట్టు కుంటోంది. ఎందుకైన మంచిది వెంటనే హాస్పిటల్‌కి తీసుకువెళ్దాం. కొంచెం పట్టండి ఒకరిద్దరి సాయంతో అతన్ని లేవదీసారు. అలా చేయడంలో ఒక కాగితం క్రింద పడింది. అంతవరకు అదాతని ఒడిలోనే ఉన్నా ఎవరూ చూడలేదు. ఆ కాగితాన్ని తీశారెవరో.. "నేను విషం త్రాగాను" చదువుతున్నాతని కాళ్ళువణికాయి. ఆగండి ముందాతన్ని ఆసోఫాలో పడుకోబెట్టండి అన్నాడు. ఎలాగో తనని తాను కూడదీసుకుంటు అందరూ ఏమి పట్టనట్టు చూశారు. చాల ఘోరం జరిగిపోయింది. చెప్తాను అలా పడుకో బెట్టండి అన్నాడు తరువాత డాక్టరు గారు నాకు ధైర్యం చాలడం లేదు ఇది మీరే చదవండి అని చెప్పాడు. డాక్టరు అయోమయంగా అ కాగితాన్ని అందుకున్నాడు "నేను విషం త్రాగాను" అంతే ఆయన కూడా అదే స్థితిలో పడ్డాడు. తమాయించుకొని గట్టిగా చదివాడు. నేను విషం త్రాగాను.. ఎందుకు, ఏమిటని మీకందరికి అర్థమవక పోవచ్చు. క్షమించండి ఆ విషయం నాకే అర్థం కాలేదు. ఇక బ్రతకడం చాలపించింది. అందరి మన్నలు పొందగలిగిన ఈ జీవితాని కిక్కడితో ఫుల్‌స్టాప్ పెట్టాలనిపించింది. నా వాళ్ళనుకున్నవాళ్ళందరిలోను నాకొక విశిష్టమైన స్థానాన్నా క్రమించుకున్న నా జన్మకి మాత్రం కీర్తి చాలనిపించింది. నా బ్రతుకులో అపశ్రుతులు పలుకక ముందే నా గొంతు మూగదై పోకముందే నన్ను మెచ్చిన వాళ్ళు నా ముందే నా బలహీనతను వెక్కిరించక ముందే ఈ లోకాన్ని విడిచి పోవాలనిపించింది. దయచేసి నన్ను బ్రతికించడానికి ప్రయత్నం చేయవద్దు. నా అంతిమ శ్వాస విడిచిపోయే వరకు నన్నందరు మెచ్చుకోవాలనే ఈ విందూ...ఈ గాన సభ ఏర్పాటు చేశాను. కొన్ని రోజులుగా నాలో నేను సంఘర్షణ పడి తీసుకున్న నిర్ణయమిది దీనికెవరూ బాధ్యులుకారు.

రామారావు పూర్ఫెలో... అంతా నిర్విణ్ణులైపోయి నిట్టూర్చారు.

ఇందాక మీకందరికి పరిచయం చేయబడిన పిచ్చివాడు. ఒకనాడు మహాగాయకుడు ఏకారణాల వల్లో పాపం అతని గొంతు మూగపోయింది. ఏమాత్రం శబ్దాన్ని పలికించలేకపోయింది. ఆ కారణంగా అతను ఉన్మాదై దేశాంతరాలు తిరుగుతున్నాడు. ఒకనాడు అతన్ని గుర్తించి గొప్పగా పొగిడిన వాళ్ళందరూ అతన్నిపాటికి పాపం మర్చిపోయి వుంటారు. కాని, కాని ఆ విధంగా నన్నుకూడా ఒకనాడు మీరు మర్చిపోతారేమోననే భయం ఆ ముసలాయిన్ని చూసిన నాటినుంచి నన్ను పీడిస్తోంది. నన్ను మీరు మత్రం చిన్న చూపు చూసిన నేను భరించలేను. ఈ లోకంలోనే మీ అందరిలో వుంటూ, మీ మాటలు వింటూ, ఈ లోకంతో సంబంధం లేని వాడిలాగే బ్రతకాలంటే.. అమ్మో! అటువంటి అవస్థ నాకు రాకూడదు. అందుకే.. అందుకే...